
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
30 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :



# అకాల వర్షం... అపార నష్టం

**ఉర్కొండ అక్టోబర్ 29, ( జనం సాక్షి)**
మండలంలో వరుసగా రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని,ఏమైన అత్యంత అవసరం ఉంటే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ముఖ్యంగా ఇంట్లో పెద్దలు పిల్లల విషయంలో జాగ్రత్త వహించగలరని. పిల్లలు బయటికి వెళ్లి నీళ్లలో ఆడుకోవడం కరెంటు స్తంభాలను ముట్టుకోవడం వల్ల అనుకోకుండా ప్రమాదాలు దరి చేరే అవకాశాలు ఎక్కు వగా ఉంటాయని , ముఖ్యంగా పొలాల దగ్గరకు వద్దకు వెళ్లే రైతన్నలు బోర్ మోటార్ల, స్టాటర్ల దగ్గరికి వెళ్లవద్దని, గ్రామాలలో పురాతన ఇండ్లలో ఎవరు నివసించరాదాని ,ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే మండల అధికారు లకు, గ్రామ పరిపాలన అధికారులకు సమాచారం తెలియజేయాలని ఉర్కొండ తహసిల్దార్ యూసుఫ్ అలీ తెలియజేశారు. వర్షానికి వరి, మొక్కజొన్న, పత్తి తదితర



పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో కురిసిన వర్షానికి వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పస్తుతం వరిలో నీరు నిలువ ఉన్న పెద్దగా ప్రమాదం ఉండబోదని, కాని పత్తి, మొక్కజొన్న పంటలో నీరు నిల్వ ఉండకుండా బయటకు మళ్లించాలని అధికారులు సూచించారు. మిగతా 2లో..











# అస్తవ్యస్తంగా రోడ్లు

**ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం**

**న్యాల్ కల్, అక్టోబర్ 29, (జనం సాక్షి) :**
అనునిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగించే అరుదైన అల్లాదుర్గం – మెటల్ కుంట, న్యాల్ కల్ మండల పరిధిలోని రోడ్డు అత్యంత పెను ప్రమాద కరంగా మారింది. కనీసం ప్రమాదకర గుంతలను పూడ్చి.. రోడ్డు ప్రమాదాల బారిన పడి, మృత్యువాత పడకుండా కాపా డండి అంటూ.. అటువైపుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహన చోదకులు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి ప్రాధేయ పడుతున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిం చాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారిన రోడ్డుకు కనీస మరమ్మతులు చేపట్టలేని దుస్థితి నెలకొనడం ఏంటని ప్రయాణికులు గొంతెత్తి ప్రశ్నిస్తోంది. న్యాల్ కల్ మండలంలోని పులిగుంత ప్రదేశము నుండి హద్దునూర్, రుక్మాపూర్, ముంగి, మిర్జాపూర్ (ఎన్) గ్రామాల శివారుల పరిధిలో గల అల్లాదుర్గం – మెటల్ కుంట రోడ్డుపై వందల సంఖ్యలో రోడ్డుపై ఏర్పడ్డ మోకాలు లోతు గోతులు అత్యంత పెను ప్రమాదకరంగా మారాయి. సోమవారం రాత్రి కురిసిన మోస్తారు వర్షంతో రోడ్డుపై వరద నీరు చేరి ప్రయాణికులు, వాహన చోదకుల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. కనీసం పగటిపూట ప్రయాణం సాగించి, ఏమాత్రం ఆదమరిచిన ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో రాకపోకలకు మరింతగా ప్రమాదకరంగా మారడంతో వాహన చోదకులు (ద్విచక్రాలు) ప్రమాదాల బారిన పడి, తీవ్ర గాయాలు ఆసుపత్రుల పాలవుతున్నారు. జూలై చివరి వారం, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో తరచుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ, అతి భారీ, మోస్తారు వర్షాలతో రోడ్డు మరి అతి దారుణంగా మారింది. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి ప్రమాదకర గోతులకు మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికులు, వాహన చోదకులు ప్రమాదాల భారిన పడకుండా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

**రోడ్డుపైన ప్రమాదకరంగా గుంతలు**
**స్కూలుకు ప్రయాణం ఎలా..**

**వెల్దండ అక్టోబర్ 29 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలో హైస్కూల్ మోడల్ స్కూల్ వెళ్లే రోడ్డుపై గుంతలు ఉండటం వలన విద్యార్థులు వెళ్లడం దారి ఇలా హైస్కూల్ మోడల్ స్కూల్ వెళ్లే రోడ్డుపై గుంతలమయమైంది. నిత్యం ఈ రోడ్డుపై అధిక సంఖ్యలో రాకపోకలు కొనసాగు తాయి. ఈ గుంతలమయమైన రోడ్డులో వెళ్లాలంటే విద్యార్థులు ఇతర గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులు బావుల వద్దకు వెళ్లే ప్రజలు వాహనదారులు ప్రాణాలు అర చేతుల్లో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో..

# ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలి

**కలెక్టర్ పి. ప్రావీణ్య**




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 29(జనం సాక్షి)**
ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్) ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లాలో "ఆయిల్ పామ్ పంట అవగాహన సదస్సును నిర్వహించారు.



ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఆయిల్‌పామ్ పంట ఆర్థికంగా లాభదాయకం. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు రైతులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ప్రోత్సాహక పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయి అని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రతి మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన భూభాగాలను గుర్తించాలని, రైతులకు తగిన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిఎసిఎస్ సెక్రటరీలు గ్రామస్థాయిలో రైతులను చైతన్యపరచడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులు, పిఎసిఎస్ సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళికామాత అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**చిన్న శంకరం పేట అక్టోబర్ 29 (జనం సాక్షి)** జలాల్పూర్ గ్రామంలోని కాళికామాత అమ్మవారిని దర్శించుకున్న బండి గోపాలకృష్ణ ముదిరాజ్ జేపీసీ చైర్మన్ మెదక్ జిల్లా కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ సభ్యులు తదితరులు దర్శించుకున్నారు.


## సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఝరాసంగం,అక్టోబర్29(జనం సాక్షి):** మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ గౌసోద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు 5,328 రూపాయలను ప్రకటించినది అన్నారు. రైతులు దళారుల ఆశ్రయించకుండా తమ సోయాబీన్ పంటను శుభ్రపరుచుకొని,నాణ్యత ప్రమాణాలు పాటించి, కావలసిన ధృవపత్రాలు ఆధార్ కార్డ్, భూమి పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్, జిరాక్స్ కాపీలు తీసుకొని స్వయంగా వచ్చి ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం అమ్మినట్టు అయితే రైతులు లాభాలు పొందే అవకాశం వుందని తెలిపారు. రైతులు సోయాబీన్ దళారుల వద్దకు తీసుకొని పోయి మోసపోకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్మాల న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సెక్రటరీ షేక్ నిసర్ అహ్మద్, కేతకి ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు అమ్జద్, లియాఖత్ హాలీ, అమృత్ పాటిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల జలమయం..

**- గాంధీ సెంటర్‌లో రాకపోకలకు తీవ్ర అంతరాయం**
**- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం రైతాంగం తీవ్ర నష్టం**



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 29 :** చేర్యాల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఉరుములు మెరుపులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చేర్యాల గాంధీ సెంటర్ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం నత్తనడకన సాగడంతో రోడ్డుపై నీరు ప్రవహించి వాహనదారులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చేర్యాల సిఐ ఎల్. శ్రీను, ఎస్సై నవీన్ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో నీరు ప్రవహించకుండా సహాయక చర్యలు చేపట్టారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వరి, మొక్కజొన్నలు తడిసి నేలపాలు కావడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో నూతన ప్రాథమిక పాఠశాలలో భవనం పైనుంచి ప్రవహిస్తున్న వర్షపు నీరు పక్కనున్న కాలనీలోకి ఇండ్లలోకి చేరుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై పలుసార్లు గ్రామ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు ఇండ్లలోకి వర్షపు నీరు చేరి బియ్యం పలు సామాగ్రి తడిసి ముద్దయిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామ,మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# అకాల వర్షం... అపార నష్టం

**వర్షాల వల్ల ఏలాంటి ఇబ్బంది వున్న సమాచారం ఇవ్వండి : ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ**

భారీ వర్షం, తుఫాను కారణంగా మండలంలోని మాదారం, ముచ్చర్లపల్లి, రాంరెడ్డి పల్లి, తదితర గ్రామాలలోని చెరువులు, కుంటలు నిండడంతో అలుగులు పారుతున్నాయి. కొన్ని గ్రామాలలో అలుగులు పారుతూ రహదారుల పై నుండి ప్రమాదకరంగా వరద నీరు రావడం వల్ల కొన్ని గ్రామాలకు రాకలు నిలిచిపో యాయి. ప్రజల క్షేమం కోసం రామ్ రెడ్డి పల్లి-బొమ్మరాజు పల్లి ముచ్చర్లపల్లి రోడ్డును తాత్కాలికంగా కంచ వేసి మూసి వేశారు. ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ తమ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ఎక్కడ అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీసు సిబ్బందితో పెట్రో లింగ్ నిర్వహిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమా దకర స్థాయిలో ఉన్న వంతెనలు ఎవరు దాటవద్దని, ఏదైనా అత్యవసర సమా చారముంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కృష్ణదేవ తెలియజేశారు.

**రాజాపూర్, అక్టోబర్ 29(జనంసాక్షి) :** మండల పరిధిలో మొంథా తుఫాన్ ఎఫెక్ట్ ఎడతెరిపి లేకుండా వర్షం, బయటకు రాని జనం, మండల పరిధిలోని పాఠశాలలకు సెలవు ప్రకటించిన విద్యా శాఖ. గ్రామాల్లో వాగులను తలపిస్తున్న రోడ్లు. వ్యవసాయానికి శాపంగా మారిన మొంథా తుఫాన్. కోతలకొచ్చిన వరిచేను నీటి పాలు, ఈదురుగాలులతో నేలపై పరచుకపోవడంతో భూమి పై చాప పరుచుకుందా అనే విధంగా వారి పంట నేలపై పడింది. పత్తి తీసే సమయం కావడంతో వర్షం కారణంగా నల్లగా మారే అవకాశం ఉందని రైతులు ఆవేదన చెందుతు న్నారు. కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిసిము ద్దయింది. మొంథా తుఫాన్ రైతు కంట నీరు పెట్టి ంచింది.



తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతు లను ప్రభుత్వం ఆదుకోవలని రైతులు కోరుతున్నారు.

**అకాల వర్షాలతో రైతన్నలలో కన్నీళ్లు**
**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి**
**మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి**



**నంగునూరు అక్టోబర్ 29, (జనం సాక్షి)** సిద్దిపేట జిల్లాలో అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది ఆరుగాలం శ్రమించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని నంగునూరు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు నంగునూరు మండలంలోని సిద్దన్నపేట మార్కెట్ యార్డ్‌లో అకాల వర్షంతో దాన్యం తడిసి కొట్టుకుపోవడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి విపత్తులు జరగడం బాధాకరమని అందుకే రైతులు పామాయిల్ సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. పామాయిల్ సాగు వల్ల రైతులకు లాభదాయ కమని ఇలాంటి విపత్తుల ద్వారా ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని రైతులకు సూచించారు.



మండలంలోని జికినాలపల్లి గ్రామంలో నీట మునిగిన వరి చేను

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- జిల్లా ఎస్పీరావుల గిరిధర్**



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 29 జనంసాక్షి** వనపర్తి జిల్లాలో మొంథా తుఫాన్ దృష్ట్యా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ప్రజలు వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని, చేపల వేట లేదా నీటిలో ఆటల వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100, వనపర్తి జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 6303923200కు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలకు వర్షాల సమ యంలో ప్రజల రక్షణ కోసం వనపర్తి జిల్లా పోలీ సులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# రెండు రోజుల్లో వరి కొనుగోలు




**బాల్య వివాహాలు అరికట్టేందుకు నవంబర్ 14న మహిళా సంఘాలతో మండలస్థాయి ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి**

**ప్రతి మండలంలో మహిళా సంఘాల సభ్యులకు ఒక స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పేందుకు ఎ.పి.యం లు బాధ్యత తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 29 జనంసాక్షి** జిల్లాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి కాబట్టి ఐ. కె పి సభ్యులకు కేటాయించిన అన్ని కొనుగోలు కేంద్రాలను రెండ్రోజుల్లో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఐ. కె.పి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అవసరమైన తూకం యంత్రాలు తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్ లు తదితర పరికరాలను మార్కెటింగ్ శాఖ నుండి తీసుకోవాలని సూచించారు.

జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్లు కట్టుకోడానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని తద్వారా వారు అధిక వడ్డీకి రుణాలు తీసుకోకుండా తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు పొంది ఇల్లు నిర్మించుకుంటారని తెలియజేశారు. ఎక్కడైనా బ్యాంకర్లతో సమస్యలు ఉంటే సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

పి.డి. డిఆర్డిఓ ఉమాదేవి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ సహాయ లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, డి.పి.యంలో, ఎపియంలు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా రోడ్లు



దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మరమ్మతుకు కూడా నోచుకోవడం లేదని విద్యార్థులు గ్రామస్తులు, వాహన దారులు వాపోతున్నారు. పాఠశాలలకు విద్యార్థులు బావుల దగ్గరికి వెళ్లే ప్రజలు వెల్దండ నుండి ఇతర గ్రామాలకు గుండాల బొల్లంపల్లి చెదురు పల్లి బైరాపూర్ చారగొండ తండాలకు చేరుకోవాలంటే కిందపడి లేచి ప్రయాణించాల్సి వస్తోందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని విద్యార్థులు స్థానికులు కోరుతున్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 29(జనం సాక్షి):** పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనివని, వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో నక్సల్స్ కాల్పుల్లో వీరమరణం పొందారని, వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అండగా ఉంటారని ఎస్పీ తెలిపారు. పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఈరోజు హైదరా బాద్ చిక్కడపల్లిలో నివసి స్తున్న అమరుడైన రాజారెడ్డి కుటుంబ సభ్యులను నారాయణపేట జిల్లా నుండి ప్రత్యేకంగా కానిస్టేబుల్ ను పంపించారు.వారు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నారు.

కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా రక్షణలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న పోలీసుల కృషి అభినందనీ యమైనది. దేశవ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరిం చుకుంటూ ప్రతి సంవత్సరం ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. వారి త్యాగాల నుండి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత సమీపంగా ఉండి, సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి, అమరుడైన రాజారెడ్డి భార్య భాగ్యమ్మ, కుమారుడు అమర్నాథ్ రెడ్డి ఉన్నారు.



# ఘనంగా సహస్రార్జున జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్ ఎస్ కేసమాజ్ ఆధ్వర్యంలో కార్తీక సప్తమి సహస్రార్జున జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు మహిళలు పురుషులు ప్రత్యేక తలపాగా ధరించి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో ఘనంగా ఎస్ ఎస్ కె సమాజ్ ఆరాధ్యుడు సహస్రార్జునుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ్ పెద్దలు మార్గదర్శనం చేస్తూ రాద్దుని బాటలో నడవాలని సూచించారు. ఎస్ఎస్‌కే సమాజ్ సభ్యులు అని రంగాల్లో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగాకట్టుకున్నాయి.

# మాతృ మరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 29(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు అవసరమైన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన మాతృ మరణాల సమీక్షా సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని గుండు మల్, దామరగిద్ద, కోటకొండ, ధన్వాడ, నారాయణపేట అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సంభవించిన 8 మాతృ మరణాల గురించి ఆయా కేంద్రాల వైద్యాధికారులు క్లుప్తంగా వివరించారు. ఆయా మరణాలపై కలెక్టర్ వివరణ కోరారు. మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వైద్య అధికారులతో చర్చించారు. ఇక ముందు మాతృ మరణాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీల ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఇకపై ప్రతీ మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని, కలెక్టర్ సూచించారు. అయితే ప్రసూతి మరణ నివేదిక అనేది ప్రసూతి మరణ సమీక్ష (ఎం డి ఆర్) నుండి వచ్చే గోప్య పత్రం, ఇది మరణం చుట్టూ ఉన్న పరిస్థితులను విశ్లేషిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ తెలిపారు. ఇది మరణానికి గల కారణాలను, భవిష్యత్తులో ప్రసూతి మరణాలను నివారించడానికి నేర్చుకున్న పాఠా లను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందరం సమిష్టిగా, సమన్వయంతో పని చేసి జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ కే. మల్లికార్జున్, ఐ.ఎం.ఏ. జిల్లా చైర్మన్ డా. మల్లికార్జున్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శైలజ, పీవో ఎంహెచ్ఎన్ డాక్టర్ సుధేష్ణ, డీజీవోహెచ్ఓడీ డాక్టర్ అమిత కుమారి,అనస్థటిస్ట్ డాక్టర్ తేజస్విని, ఎంపీ హెచ్ఈవో గోవిందరాజు, 108 కో-ఆర్డినేటర్ రాఘవేందర్, సూపర్ వైజర్ నర్మద, నర్సింగ్ అధికారిని, ఆయా పీ హెచ్ సీ ల వైద్యులు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# జిల్లెల ఆదిత్య రెడ్డిని కలసిన ఖిల్లా నాయకులు

**ఖిల్లా ఘనపూరం అక్టోబర్, 29 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ మండల నాయకులు ఇటీవలే ఏఐపీసీ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆయనను తన నివాసంలో కలిసి శాలువతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఏం దేవన్న యాదవ్, మున్నూరు జయకర్, పి యాదగిరి, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలాల కింద చిక్కుకున్న మహిళను రక్షించిన నారాయణపేట టౌన్ ఎస్సై

**నారాయణపేట జిల్లా అక్టోబర్ 29(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని హాజికన్‌పేటకు చెందిన చింతామణి అనే మహిళ ఇల్లు తీవ్ర వర్షాల కారణంగా రాత్రి సుమారు 11 గంటల సమయంలో కూలిపోయింది. ఈ ఘటనలో చింతామణి శిథిలాల కింద చిక్కుకొని, కేవలం తల మాత్రమే బయటకు కనిపించింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక యువకులు వెంటనే నారాయణపేట టౌన్ పోలీసులకు సమాచారం అందించగా, టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో ఎంతో కష్టపడి సుమారు అరగంట పాటు శ్రమించి చింతామణిని సురక్షితంగా బయటకు తీశారు. తదుపరి ఆమెను పోలీసు వాహనంలో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ప్రస్తుతం ఆమె ప్రాణా పాయం లేకుండా చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాల సమయంలో పాత, బలహీనమైన ఇళ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి ప్రమాదం గమనించినా వెంటనే నారాయణపేట పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందిని తక్షణ స్పందనతో మహిళ ప్రాణాలను కాపాడినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు సూచిస్తూ వర్షాకాలం సమయంలో మట్టి మిద్దె ఇండ్లలో లేదా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకూడదని, నిరంతరం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండరాదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.



# పత్తి స్లాట్ రద్దు చేసుకోండి

## - మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి

**నారాయణపేట జిల్లా అక్టోబర్29(జనం సాక్షి):** నారాయణపేట మార్కెట్ పరిధిలోని భాగ్యలక్ష్మి, విజయ కాటన్ మిల్లుల్లో పత్తి విక్రయించేందుకు ఈ నెల 30,31 తేదీల్లో రైతులు బుక్ చేసిన స్లాట్ లని రద్దు చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా మిల్లుకు పత్తి అమ్మకానికి తీసుకువస్తే సిసిఐ వర్షంలో తీసుకోరని తెలిపారు. రైతులు గమనించి మళ్ళీ స్లాట్ ప్రారంభించిన ప్పుడు తిరిగి స్లాట్ బుక్ చేసి అమ్మకానికి తీసుకురావాలని కోరారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

## - కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
## - గ్రామాల పర్యటనలో ఎంపీడీవో కృష్ణయ్య

**ఊర్కొండ అక్టోబర్ 29, (జనం సాక్షి)** భారీ వర్షాలు,మోంథా తుఫాన్ వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. ఊర్కొండ మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, వర్షాల కారణంగా రోడ్లపై, అలుగులపై పారుతున్న నీటి అంచనాను గుర్తించి రాకపోకలు నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఊర్కొండపేట నుండి నర్సంపల్లి వెళ్లే దారిలో, జకినాలపల్లి నుండి ఊర్కొండపేట, జకినాలపల్లి నుండి జిల్లెల్ల రోడ్లపై నీటి ప్రవాహాన్ని పరిశీలించి జకినాలపల్లి నుండి జిల్లెల్ల వెళ్లే దారిలో రాకపోకలు జరుగకుండా రోడ్డుపై కంపచెట్లతో కంచె వేయడం జరిగింది. అలాగే నర్సంపల్లి గ్రామ పరిధిలోని రేకులకుంట చెరువు కట్ట ఉపరితలం పై భాగం వరకు నీరు చేరినందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుటకు గ్రామస్తులతో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచుకొనుటకు తగు సూచనలు చేయడం జరిగింది. రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి రహదారిపై కూడా రాకపోకలు నివారించడం జరిగింది. రాచాలపల్లి, ఊర్కొండపేట గ్రామాల్లోకొన్ని ఇండ్లలోకి నీరు చేరడంతో నీటి తరలింపు చర్యలు పంచా యతీ కార్యదర్శుల ద్వారా చేపట్టడం జరిగింది. వారిని బంధువుల ఇండ్లలో నివాసం ఉండున్నట్లు చర్యలు తీసుకోవడం జరిగింది. అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎవరైనా పంచాయతీ కార్యదర్శులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోబడునని, తుఫాన్ తగ్గేవరకు అందరు అప్రమత్తంగా ఉండున్నట్లు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భనలో ఎస్సై కృష్ణదేవ్, కార్యదర్శులు ఇబ్రహీం, బాలకృష్ణ(ఏ.ఈ, ఇరిగేషన్), కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో జాగ్రత్త : ఎస్ఐ




**వీపనగండ్ల, అక్టోబర్ 30 ( జనం సాక్షి) :** మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అకాల వర్షాలతో జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్సై కె.రాణి అన్నారు. గత రెండు రోజులుగా మెంతాను తుఫాను కారణంగా కురుస్తున్న అకాల వర్షాలతో పాత ఇళ్లల్లో ఉండే ప్రజలు సురక్షిత ప్రదేశానికి వెళ్లాలని సలహా ఇచ్చారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు రైతుల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతులు పొలాల దగ్గరికి వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సలహా ఇచ్చారు.

## వంట సామాగ్రి వితరణ



**మక్తల్, అక్టోబర్ 29 (జనంసాక్షి) :** మక్తల్ ఎంఈఓ కార్యాలయము ఆవరణలో మధ్యాహ్న భోజనానికి వంట సామాగ్రిని మక్తల్ మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనిల్ గౌడ్ తో పాటు, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగేశ్వరయ్య, బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ నాగార్జున, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, గణేష్, రాములు, చెన్నయ్య గౌడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తడిసిన వడ్లను కొనుగోలు చేయాలి

**- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 (జనం సాక్షి):**



గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో మెంథా తుఫాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురువడంతో నర్సాపూర్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో వరి ధాన్యం తడిసి నీట కొట్టుకుపోవడం జరిగిందని బుధవారం ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నర్సాపూర్ నియోజ కవర్గాలోని పాంబండ , ఖాజీపేట,సంగాయిపేట,రంగంపేట ,చిన్న ఘనపూర్ , వరి గొంతం, చిలప్ చేడ్, గ్రామాల్లో పంట పొలాల్లో కోతలు కోసిన వరిధాన్యం నీట మునిగి తడిసి ముద్దయినాయి అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. రైతుల పంట నష్టాల గణాంకాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునితారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో మాట్లాడి రైతులకు తార్పాలిన్ కవర్లను వెంటనే అందజేయాలని అలాగే రైతులు కేంద్రాలకు తీసుకొచ్చిన తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు.

## ఫోక్ సాంగ్ ప్రోమో లాంచ్ చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూరు అక్టోబర్ 29 (జనం సాక్షి)**

రుద్రవీణ ఫోక్స్ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రొడ్యూసర్ గోవిందరం ప్రశాంత్, సురేష్ సూర్య డైరెక్షన్ లో వస్తున్న ముత్యాల పందిరిలోన ఫోక్ సాంగ్ నీ వంగ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సాంగ్ ప్రోమోనీ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సాంగ్ మంచిగా సక్సెస్ కావాలి అని శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ తప్పకుండా రుద్రవీణ ఫోక్స్ యూట్యూబ్ ఛానెల్ నీ సబ్స్క్రయిబ్ చేసుకోని లైక్, కామెంట్స్ రూపంలో మీ సపోర్ట్ చేయాలని తెలిపారు.



# ఇంటర్ లాక్ బ్రిక్స్‌తో ఇందిరమ్మ మోడల్ గృహాము

**రూ.5 లక్షల వ్యయంతో నిర్మాణం**





**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (జనం సాక్షి ):** దేవరకద్ర మండల కేంద్రం లో ఇంటర్ లాక్ బ్రిక్స్ తో 5 లక్షల రూ.ల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ గృహాన్ని,గృహ నిర్మాణ సహాయక ఇంజనీర్ కార్యాలయం ను రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య డైరీ అబివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు 5 లక్షల రూ.లు ఇందిరమ్మ గృహాలు నిర్మాణం కు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ మోడల్ హౌజ్ కం సహాయక ఇంజనీర్ కార్యాలయం నిర్మాణం ద్వారా ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కారం లభిస్తుందని అన్నారు.

ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న గృహ నిర్మాణ శాఖ పి.డి. వైద్యం భాస్కర్ మంత్రి శాలు వాతో సన్మానించి, మొక్కను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక శాసన సభ్యులు జి .మధుసూదన్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,గృహ నిర్మాణ పి డి.వైద్యం భాస్కర్ పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై ఐక్య పోరాటం



## బీసీ గర్జన సభ విజయవంతం

**మక్తల్, అక్టోబర్ 29 (జనంసాక్షి)**

అఖిలపక్షం ఆధ్వ ర్యంలో బీసీలకు చట్టబద్ధతతో 42% రిజర్వేషన్లు అమలుకై మక్తల్ పట్టణ కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన బీసీ గర్జన సభ విజయవంతం అయ్యింది. బీసీ సభకు కెవి నర్సింహా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిన, రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక, ఆర్థిక రాజకీయ సమానత్వం దేశ జనాభాలో సగభాగం పైగా ఉన్న 70 కోట్ల బీసీ ప్రజలకు అందని ఎండమావైపోయినది. గత ఏడు దశాబ్దాలుగా దేశంలో జరిగిన అన్ని రంగాలలోని అభివృద్ధికి నోచుకోక, బీసీ ప్రజల కులవృత్తులు నశించి, నిరుద్యోగంతో, పేదరికంలో మగ్గిపోతున్నారు. దేశాన్ని పాలించిన పార్టీలు బీసీ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానె మిగిల్చబడ్డారు. ఈ దేశంలో బీసీ ప్రజలను అణచి వేసినంతగా ప్రపంచంలో ఏ జాతిని అణచివేయబడలేదని అన్నారు.

తమిళనాడు రాష్ట్రంలో మాదిరి, బీసీల 50%రిజర్వేషన్, మొత్తం 69% రిజర్వేషన్ అన్ని పార్టీల ఐక్యతతో ఎలా సాధించారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది.. ఈ కార్యక్రమంలో బీసీఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. కె.రామాంజనేయులు గౌడ్, ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు అల్ల దుర్గం సురేష్, రాష్ట్ర కార్యదర్శి. కె.తిమ్మప్ప, రాష్ట్ర కోశాధికారి రంగప్ప యాదవ్, బీసీఇంట లెక్ష వాల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ అవ్వర్ వేణు కుమార్, ఉజ్జెలి బస్వరాజు, భగవంతు, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 29 జనంసాక్షి**

జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ వివరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. అదే విధంగా మలేరియా, డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో రూపొందించిన హెల్త్ యాప్ లో టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ కు సంబంధించిన రిపోర్టులను అప్లోడ్ చేయాలని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్యాధికారులు పరిమళ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# తుఫాన్ పట్ల జాగ్రత్తగా ఉండాలి



- అత్యవసరం అయితేనే ఇంట్లో నుండి బయటకు రావాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 (జనంసాక్షి):** మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న రానున్న 2 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎన్నడూ లేని విధంగా నిరంతరం అత్యంత భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ తన ఛాంబర్ నుండి అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం లతో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, డిఇఓ, విద్యుత్, వైద్య ఆరోగ్య, మున్సిపల్, జిల్లా ఆస్పత్రి సూపరిం టెండెంట్, పోలీస్, ఫైర్, వ్యవసాయ శాఖల అధికారులు, ఆర్డీవోలు, తాహసిల్దారు, ఎంపీడీవో లతో మొంథా తుఫాన్ వల్ల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, వర్షాల నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ మాసం నుండి జిల్లాలో జిల్లాలో కురిసిన వర్షపాతం కన్న మంగళవారం రాత్రి అత్యంత భారీ వర్షం నమోదయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో వర్షపాతం కారణంగా ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని అధికారులకూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు కూడా సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ నెంబర్ 08540 230201 ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ వద్ద పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే సమాచారాన్ని సంబంధిత శాఖల అధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు. జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ఉన్న గర్భిణీల వివరాలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఆరా తీయాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు త్రాగునీరు కలుషితం కాకుండా, నీటి సరఫరాను నిరంతరం కొనసాగించాలని సూచించారు. గ్రామాల్లో పట్టణాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడ నీటిని నిలవకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూ ప్రజలకు సమస్య లేకుండా చూడాలని సూచించారు. అధికారులందరూ స్థానికంగానే ఉంటూ ప్రజలకు ఇబ్బందులు ఎదురవకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ ద్వారానే వంట చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో అక్టోబర్ 29 జనంసాక్షి** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ ద్వారానే మధ్యాహ్న భోజనానికి వంట చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కట్టెల ద్వారా వంట చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలని, అన్ని పాఠశా లల్లో గ్యాస్ సిలిండర్ ద్వారానే మధ్యాహ్న భోజ నానికి వంట చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఎల్పిజి కనెక్షన్ ప్రతి పాఠశాలలో తీసుకునే విధంగా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్స్ చేయించడమే కాకుండా అట్టి సమాచారాన్ని సంబంధిత పీఎం పోషన్ పర్ఫామెన్స్ పోర్టల్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బందికి సంబంధించిన ఎఫ్ఆర్ ఎస్ అటెండెన్స్ సైతం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, మండల విద్యాశాఖ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 3 నుంచి డయల్ యువర్ ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 29(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసు కోవడానికి వినూత్న రీతిలో "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం నవంబర్ 3వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా ప్రజల ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. జిల్లా ప్రజలు తమ సమస్యల ను నేరుగా ఎస్పీతో పంచు కోవడానికి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. నవమర్ 3నా సమయం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకుఫోన్ నంబర్: 0850 6281182 ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారా నికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమనీ తెలిపారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల జోగయ్య**



**వెల్దండ అక్టోబర్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల జోగయ్య అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.



# తిరుమల చేరిన సంగారెడ్డి స్వాముల పాదయాత్ర



**సంగారెడ్డి, అక్టోబర్ 29 (జనం సాక్షి)** అక్టోబర్ 6న సంగారెడ్డి నవరత్నాలయ దేవస్థానం నుండి సాహితీ రాము గురు స్వామి ఆధ్వర్యంలో తిరుపతి, కాణిపాకం, అరుణాచలం,శబరిమలకు మహా పాదయాత్ర గా బయలుదేరిన స్వాములు సోమవారం తిరుమల చేరుకున్నారు. వెంకటేశ్వర స్వామి దర్శనం పూర్తిచేసుకొని కాణిపాకం, అరుణాచలం మీదుగా శబరిమల వరకు పాదయాత్ర కొనసాగుతుందని సాహితీ రాము స్వామి తెలిపారు. ఇప్పటి వరకు పాదయాత్ర 650 కిలో మీటర్లు పూర్తి చేసుకుందని తెలిపారు. యాత్ర అద్భుతం గా కొనసా గుతుందని స్వాములు ఉత్సాహంగా నడుస్తున్నారని సంగారెడ్డి గురు స్వాములు, మాత స్వాముల ఆశీస్సులు కావాలని రాము స్వామి తెలిపారు.

# సదర్ పండగ నిర్వహణకు వినతి

**నారాయణపేట జిల్లా అక్టోబర్ 29 (జనం సాక్షి):** యాదవులందరూ దీపావళి పండుగ తర్వాత జరుపుకునే ఏకైక పండుగ సదర్ పండగ.. ఈ సదర్ పండుగను మన ప్రియతమ ముఖ్యమంత్రి (మన నారాయణపేట జిల్లా వాసి ఎనుముల రేవంత్ రెడ్డి గత సంవత్సరం సదర్ పండుగను ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు. దీపావళి పండుగ జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా నారాయణపేట జిల్లాలో సదర్ పండుగ విషయమై అధికారికంగా ఎటువంటి ప్రకటన లేకపోవడంతో యాదవ సంఘం పట్టణ శాఖ తరపున బుధవారం ఆర్డిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు జి చిన్నయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కేశవులు యాదవ్, పట్టణ కార్యదర్శులు మారెప్ప యాదవ్,ఎన్ అంజయ్య యాదవ్, శాసమోళ్ల బాలప్ప యాదవ్, రమేష్ యాదవ్,జగదీష్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, జి బాలరాజ్ యాదవ్ జిల్లా యాదవ యువత ఉపాధ్యక్షులు, జి అశోక్ యాదవ్ యాదవ సంఘం మీడియా ఇన్చార్జ్, గంటన్నోళ్ల వెంకటేష్ యాదవ్ పట్టణ కోశాధికారి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## రైతులు సొంత డబ్బులతో చెట్లతో తొలగింపు

**రేవల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో గల నల్లచెరువు అలుగు దగ్గర ఏపుగా పెరిగిన కంపచెట్లు, చెత్తను గ్రామ రైతులు తమ సొంత ఖర్చులతో కంప చెట్లను తొలగించారు. అలుగు దగ్గర కంపచెట్లు, చెత్త పేరుకుపోవడం వలన అలుగు పారడానికి అసౌకర్యం ఏర్పడింది. దీంతో గ్రామం నుండి రేవల్లికి వెళ్లే ప్రధాన రహదారి, చెరువుకు సమీపంలో గల 33/11 కేవీ సబ్ స్టేషన్ లోకి నీరు చేరుకుంది. చెరువు కట్టపై పోచమ్మ గుడి సమీపంలో చెరువు కట్టపైకి నీరు అతి సమీపంగా చేరడంతో, కట్ట తెగే ప్రమాదం ఉందని గ్రహించిన గ్రామ రైతు కాశిరెడ్డి తోటి రైతులతో మాట్లాడి జెసిపి సహకారంతో చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో రైతులు కాశిరెడ్డి, శేఖర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, కావలి వెంకటయ్య, అజీమ్, గాజుల బాలరాజ్, గాజుల వెంకటేష్, గాజుల శేఖర్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## తిమ్మాజీపేట కేజీబీవీలో డీఈవో తనిఖీ



**తిమ్మాజిపేట/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 29(జనంసాక్షి):**

తిమ్మాజీపేట కేజీబీవీలో నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేజీబీవీ పరిసరాలను తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు తీసుకునే  అల్పాహారం గురించి ఆరా తీశారు. వంటగది శుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.. ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను, ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతుల ను క్రమం తప్పకుండా పాటించాలని కోరారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఎస్ ఓ సుజాత, కేజిబివి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వివాహేతర సంబంధం బయట పడుతుందని హత్య

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 29(జనంసాక్షి):**

వివాహేతర సంబంధం బయట పడుతుందని ఓ మహిళను హత్య చేసి పెట్రోల్ పోసి హతమార్చాడు ఓ నిందితుడు. అందుకు సంబంధించిన వివరాలను నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. కొల్లాపూర్ పట్టణం లోని ఇందిరానగర్ కాలనీకి చెందిన స్వర్ణలత (32) 14 సంవత్సరాల క్రితం ఒక వ్యక్తితో వివాహం కాగా.. ఏడేళ్ల క్రితం విడాకులు తీసుకొని టైలర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన బజాజ్ ఫైనాన్స్ లో పనిచేసే విజయ్ కుమార్ తో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. అయితే విజయ్ కుమార్ మరో అమ్మాయితో మాట్లాడుతున్నట్టు, ఆమెను పెళ్లి చేసుకుంటున్నట్టు స్వర్ణలతకు తెలిసింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆ అమ్మాయిని మర్చిపోయి తనను పెళ్లి చేసుకోవాలని లేదంటే మనం ఇద్దరం దిగిన ఫోటోలు మీ తల్లిదండ్రులకు చూపిస్తానని విజయ్ కుమార్‌ను భయభ్రాంతులకు గురిచేసింది స్వర్ణలత. దీంతో



ఎలాగైనా స్వర్ణలతను వదిలించుకోవాలనుకున్నాడు. ఔ నెల8న నిన్ను కలవాలని మాట్లాడాలని విజయ్ కుమార్ కు ఫోన్ చేసింది. తన పల్సర్ బైక్ పై స్వర్ణలతను ఎక్కించుకొని పెంట్లవల్లి వెళ్లి అక్కడ కొద్దిసేపు గొడవపడ్డారు. ఇక్కడ అందరూ ఉన్నారు. సాకలి రాముని గుట్ట పైకి వెళ్లి మాట్లాడుకుందాం అని అక్కడికి తీసుకువెళ్లాడు. మాట మాట పెరిగి స్వర్ణలత గొంతు నమిలి చంపేశాడు. అనంతరం మంచాలకట్ట గ్రామంలోకి వెళ్లి రెండు బాటిల్ల పెట్రోలు, ఒక సిగరెట్టు, అగ్గిపెట్టె తీసుకొచ్చి ఆమెపై పోసి కాల్చి చంపేసి అక్కడి నుండి వెళ్లిపోయాడు. మూడు రోజుల తర్వాత మంచాలకట్ట గ్రామపంచా యతీ కార్మికుడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెంట్లవల్లి ఎస్ఐ రమన్ గౌడ్ ఘటన స్థలానికి వెళ్లి అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. మృతురాలు చనిపోయిన నాలుగు రోజుల కు తన తండ్రి నా కూతురు కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. దాని ఆధారంగా విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.

# దేవాదాయ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయి

**- ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి వినతి**

**మానవపాడు, అక్టోబర్ 29 (జనం సాక్షి)**

రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠం కలిగిన ప్రముఖ పుణ్యక్షేత్రం ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ఆలయాల  ప్రతిష్టను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ను బుధవారం కలిశారు. అలంపూర్ జోగులాంబ క్షేత్రం వివాదాలకు నిలయంగా మారిందని చర్యలు తీసుకోవాలని  కోరారు. అయితే ఇటీవల ఆలయ పరిపాలన టెండర్ల నిర్వహణలో కూరగాయల సరఫరా అంశంలో చోటు చేసుకున్న పరిణామాలు విచారకరమని తెలిపారు. కొందరి తప్పిదాల కారణంగా కుల మతాల వివాద రూపంలో ఆలయాల గౌరవానికి నష్టం కలగడం తీవ్ర బాధ కలిగిస్తోందని తెలిపారు. ఆలయ ఈవో వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టాల్సింది పోయి ఒక వర్గంతో కలిసి ఆలయ ఆవరణలో మీడియా సమావేశాలు పెట్టడం టెండర్లపై పక్షపాతలేఖలు తీసుకోవడం ఉద్యోగులు కూడా ఆలయ నిబంధనలకు విరుద్ధంగా నిరసనలు చేపట్టడం అట్టి పోటోలు సామాజిక మధ్యల్లో పోస్ట్ చేయడం వంటి వాటిని పరిశీలిస్తే ఆలయాల పవిత్రతకు రాష్ట్ర దేవాదాశాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయన్నారు. ఆలయ గౌరవాన్ని కాపాడే దిశగా అదే కోణంలో వివాదాలకు ముగింపు పలికేలా



ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దేవాదా శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ పల్లి సతీష్ రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్త నాగశిరోమణి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను తిరిగి బాధితులకు అందజేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్

**మహబూబ్ నగర్ టౌన్ 29 (జనం సాక్షి):** కురుమూర్తి  జాతర సందర్భంగా జరిగిన ఉద్దాల ఊరేగింపు సమయంలో మారుమునుగాలా గ్రామం, గద్వాల్ జిల్లాకు చెందిన మహేష్ అనే వ్యక్తి చేతిలో సెల్ఫీ తీస్తుండగా రియల్‌మి మొబైల్ ఫోన్ చేతిలో నుంచి సెల్ ఫోన్ జారిపోయింది. జాతరలో భారీ జనసమ్మర్థం ఉండటంతో మొబైల్ శోధన కష్టసాధ్య మైంది. ఈ నేపథ్యంలో కర్తవ్యనిష్ఠతో పనిచేసిన పోలీసు సిబ్బంది ఆ ఫోన్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సేకరించిన మొబైల్‌ను మహమ్మ దాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఏఆర్ పీసీ 552, వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బాధితుడిని మహబూబ్‌నగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు పిలిపించి, మొబైల్‌ను ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చేతుల మీదుగా సురక్షితంగా బాధితుడికి సెల్ ఫోన్ అందజేశారు. సాధారణ ప్రజల ఆస్తి భద్రత పట్ల పోలీసుల చూపుతున్న అప్రమత్తతకు ఏఆర్ కానిస్టేబుల్ జి.శ్రీనివాస్ కు పోలీస్ సిబ్బందికి బాధితుడు మహేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా, కానిస్టేబుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నిత్యం రద్దీగా ఉన్న ప్రాంతాలలో దొంగతనాలు ఎక్కువ జరుగుతుంటాయి. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ వస్తువులను కాపాడుకోవాలని అన్నారు.



# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు



మంత్రి వాకిటి శ్రీహరి



**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (జనంసాక్షి)**

ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. బుధవారం నాడు మహబూబ్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం బొల్లారం గ్రామంలో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లో 12 లక్షల రూ. విలువ గల 7 లక్షల 77 వేల చేప పిల్లలకు గాను మొదటి విడత 2 లక్షల 50 వేల చేప పిల్లలను వంద శాతం సబ్సిడీతో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మత్స్య శాఖ డి.డి.ఖదీర్ అహ్మద్,మత్స్య శాఖ ఏ .డి. రాధా రోహిణి,మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు లతో కలిసి వదిలారు ఈ సందర్భంగా కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. 94 కోట్ల రూ లతో 88 కోట్ల చేప పిల్లలను రాష్ట్రం లోని 26000 చెరువుల్లో,29 కోట్ల రూ.లతో 300 చెరువులలో 10 కోట్ల రొయ్యలను వంద శాతం సబ్సిడీ తో వదలు తున్నట్లు తెలిపారు .చేపల పెంపకం తో మత్స్య రంగం పై ఆధారపడ్డ 5 లక్షల మత్స్య కారుల ఆర్థిక అభివృద్ధి,జీవనోపాధి కలుగనున్నట్లు తెలిపారు.మక్తల్,నారాయణ పేట,దేవరకద్ర నియోజకవర్గాలను అబివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.దేవరకద్ర నియోజకవర్గం ను మొదట అభివృద్ధి కి మక్తల్ నియోజకవర్గం తో పాటు ప్రాధాన్యత నివ్వనున్నట్లు తెలిపారు.గత పాలకులు 10 సంవత్సరం లలో చేప పిల్లల ఉత్పత్తి పై దృష్టి పెట్టలేదని అన్నారు.రాష్ట్ర క్యాబినెట్ లో మొట్ట మొదటి సారి ముదిరాజ్ నైన తనకు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. తాను క్యాబినెట్ మంత్రి అయిన తర్వాత మత్స్య శాఖకు ఆర కొర గా కేటాయించిన బడ్జెట్ పెంచాలని అడిగిన వెంటనే 123 కోట్ల రూ.లు చేపల ఉత్పత్తి కి కేటాయించారని,రాష్ట్ర ముఖ్యమంత్రి కృత్ఞతలు తెలిపారు. చెరువుల్లో చేపలు వేయడం తో పాటు చేపల సంఖ్య,చేపల రకాలు,సైజు,మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,డైరెక్టర్లు,అధికారి పేర్లు,ఫోన్ నెంబర్లతో బోర్డు ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేవరకద్ర శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయక గెలిచిన రెండు సంవత్సరాలలో సుమారు 500 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. గత పాలకుల హయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వెనుక బడిన వ్యవసాయారాధిత దేవరకద్ర నియోజకవర్గంలో 270 కోట్ల రూ.ల రుణ మాఫీ చేసినట్లు తెలిపారు.నియోజక వర్గంలో 175 కోట్ల రూ.లతో 3600 ఇందిరమ్మ ఇండ్లు పేదలకు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.రెండవ విడత లో 3600 ఇండ్లు మంజూరు కానున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పాలకులు వరి వేస్తే ఉరి అన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కు మద్దతు ధర తో పాటు క్వింటాల్ కు 500 రూ.లు సన్న బియ్యం కు అంద చేస్తున్నట్లు తెలిపారు.కుటుంబంలో .ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం బియ్యం అంద చేస్తున్నట్లు తెలిపారు.బొల్లారం గ్రామం లో ఉన్న చేపల పెంపకం కేంద్రం నవీకరణ పనులకు ఒక కోటి రూ.మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.అదే విధంగా కొత్త కోట, మదనాపురం,దేవరకద్ర లో చేపల మార్కెట్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. దేవరకద్ర శాసనసభ్యులు జి.మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వలె కాకుండా చేపలు 80 యమ్ యమ్ సైజు తక్కువ కాకుండా,ఖచ్చితమైన నంబర్ తో చేపల పై శ్రద్ధ వహించినట్లు తెలిపారు.నియోజక వర్గంలో 4 చేపల విక్రయం కు 60 శాతం సబ్సిడీతో మొబైల్ వాహనాలు అంద చేసినట్లు తెలిపారు వెటర్నరీ ఆసుపత్రులలో మందుల సరఫరా కు చర్యలు తీసుకోవాలని,వెటర్నరీ ఆసుపత్రులను అప్గ్రేడ్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మత్స్య శాఖ డి.డి.ఖదీర్ అహ్మద్,మత్స్య శాఖ ఏ .డి. రాధా రోహిణి,ఆర్.డి. ఓ నవీన్,మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, ఎం.పి.డి. ఓ శ్రీనివాస రావు,తహశీల్దార్ దీపిక,మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు లు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో అక్టోబర్29 జనంసాక్షి**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం చిట్యాల మార్కెట్ యార్డ్ లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ వెంటనే వరి ధాన్యం సంచిని తూకం చేసి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే అక్కడే ఉన్న వరి ధాన్యం ఆరబెట్టే యంత్రాన్ని పరిశీలించి దానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్ ని షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనకు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన కర్రోళ్ళ స్వప్న భాస్కర్

**రేవల్లి, అక్టోబర్ 29 (జనంసాక్షి)**

గోపాలపేట మండల కేంద్రానికి చెందిన గడ్డి రాముడు ఆయన కుమారుడు రాకేష్ లకు మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న సామజిక కార్యకర్త కర్రోళ్ళ స్వప్న భాస్కర్ గాయాలైన బాధితులు వనపర్తి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఆయన వెంట మూర్తి తదితరులు ఉన్నారు.





## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నర్వ అక్టోబర్ 29 (జనంసాక్షి):** నర్వ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంనందు రైతులు తాము పండించిన వరి ధాన్యం పంటను మద్దతు ధరకు అమ్ముకునేందుకు తెలంగాణ పౌరసరఫరాల సంస్థ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను నర్వ సంఘం అధ్యక్షులు యల్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని తెలియజేశారు. రైతులు వర్షాలకు బయపడి తక్కువ ధరలకు మీ వరి ధాన్యంను దళారులకు అమ్మవదని,ప్రభుత్వ మద్దతు ధరకు ఏ గ్రేడ్ 2389 బి గ్రేడ్ 2369 ధరలకు అమ్మవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఉదయ్ రాజశేఖర్, సంఘం ఉపాధ్యక్షులు యం లక్ష్మణ్ నర్వ మండల తహసీల్దార్ మల్లారెడ్డి వ్యవసాయ శాఖ అధికారి అఖిల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసం చెన్నయ్య సాగర్,శరణప్ప జగన్మోహన్ రెడ్డి,రవీందర్ రెడ్డి, నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, నాగన్న వివేకానంద రెడ్డి,శరణప్ప డైరెక్టర్లు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



**చిన్న శంకరంపేట్ అక్టోబర్ 29 (జనం సాక్షి) :** మండలంలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన ముంద్రాతి కాజిపల్లి సత్తయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ 23 తారీకు గురువారం రోజున సాయంత్రం ఆరు గంటల సమయంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ఉప్పలపులింగం రాజులిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించి ఒక క్వింటల్ బియ్యంను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండారి పెద్ద యాదగిరి, బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి నాగభూషణం, బిఆర్ఎస్, ముదిరాజ్, గ్రామ అధ్యక్షుడు ముద్రాతి శంకర్, మాజీ వార్డ్ మెంబర్ ఐరేని సురేష్ గౌడ్, బర్మల రాజు, ముంద్రాతి యాదగిరి, పొన్న వీరస్వామి, సుధ రమేష్ పాల్గొన్నారు.

## నీలిమ భౌతికకాయానికి నివాళి అర్పించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 29 జనంసాక్షి**



పాన్ గల్ మండలం,బుసిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన మాజీ ఎంపిపి కోమారి వెంకటేష్ నాయుడు,సతీమణి నీలిమ మంగళవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి వారి ప్రార్థవ దేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి అంత్యక్రియలలో పాల్గొని వారి మృతి పట్ల భర్త వెంకటేష్ నాయుడు కి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. వారితో పాటు పాట్టినేని గోపాలకృష్ణనాయుడు.జింకల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన గృహప్రవేశ వేడుకల్లో పగిడాల శ్రీనివాస్**



వనపర్తి పట్టణ కేంద్రంలోని కండక్టర్ కాలనీ రోడ్ నెంబర్ 1 శ్వేత నిరంజన్ గౌడ్ నూతన గృహాన్ని నిర్మించుకు న్నారు. ఈ క్రమంలో బుధవారం గృహ ప్రవేశ కార్యక్రమానికి ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ హాజరై సత్యనారాయణ స్వామి రథ తీర్థ ప్రసాదాలు స్వీకరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు రాచాల యుగంధర్ గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అందరికీ అవకాశం, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసమే పోరాటం

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవి**



**మహబూబ్ నగర్ టౌన్ 29 (జనం సాక్షి):** అందరికీ అవకాశం, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసమే తెలంగాణ జాగృతి పోరాటం చేస్తోందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవి అన్నారు. కవిత ఇండిపెండెంట్. నా వెనుక ఎవరు లేరు. నా ముందు ప్రజలు ఉన్నారని అన్నారు. కొత్తగా వచ్చిన వారిపై ఆరోపణలు, అనుమానాలు, అవమానాలు ఉంటాయని.. రాను రాను నా నడక ద్వారా నా స్టాండ్ ఏంటో ప్రజలకు అర్థమవుతుందని.. అందుకు కొంత సమయం పడుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామాకాల విషయంలో రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారన్న కవిత... పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే మంచి పేరు వస్తుందని సూచించారు. నీటి వాట అంశంలో ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ కు చారిత్రాక అన్యాయం చేస్తున్నారని, ఆయనను ప్రజలు క్షమించరని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్– 1 నియామకాల్లో 8 మంది నాన్ లోకల్స్ కు లో ఉద్యోగాలు ఇచ్చారని, దీనిపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాశానని వెల్లడించారు. నిధుల విషయంలోనూ అన్యాయమే చేస్తున్నారని.. రెండున్నర లక్షల కోట్లు అప్పు తెచ్చినా.. ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదన్నారు. అప్పులు తెచ్చిన డబ్బుల విషయంపై ప్రశ్నిస్తామన్నారు. అమరవీరులకు కూడ న్యాయం జరగలేదన్నారు. ఆ కుటుంబాలకు కోటి రూపాయలు ఇప్పించేందుకు పోరాటం చేస్తానన్నారు. మహబూబ్ నగర్ పులిబిడ్డను అని ముఖ్యమంత్రి చెప్పుకుంటారు.. కాని, రెండేళ్లలో మహబూబ్ నగర్ పట్టణంలో ఎన్నిసార్లు పర్యటించారని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి తప్ప మళ్లీ రాలేదని గుర్తు చేశారు. ఇప్పటికీ మహబూబ్ నగర్ లో మూడు రోజులకొకసారి నీళ్లు వస్తున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తప్పులను సవరించాలన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్, బీజేపీ పార్టీ అని తెలియటం లేదని, జడ్చర్ల ఎమ్మె ల్యేకు మంచి పీఆర్ స్టంట్‌లు ఉన్నాయని ఏద్దేవా చేశారు.

## సేవ కార్యక్రమాలు మహిపాల్ రెడ్డి విస్తరించాలి

**మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**తూప్రాన్ అక్టోబర్ 29(జనం సాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తల్లిదండ్రుల పేరున వారికి అవసరమైన యూనిఫామ్ భోజనంప్లేట్స్ ఆట వస్తువులు స్కూల్ బ్యాగ్స్ ఇవ్వడానికి ముందుకు వచ్చిన రాష్ట్ర సర్పంచ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి సేవలు కొనసాగించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మైపాల్ రెడ్డి తల్లిదండ్రులు చిట్కుల రాంరెడ్డి ,లక్ష్మి ట్రస్ట్ పేరున స్పోర్ట్స్ డ్రెస్ ఆట వస్తువులు విద్యార్థుల కు అంద చేసిన సందర్భంగా మాట్లాడారు.

సేవ కార్యక్రమాలు మహిపాల్ రెడ్డి మండలాలు అంతట అన్ని అన్ని పాఠశాలలకు అందించాలని కోరారు.తల్లి తండ్రుల జ్ఞాపకార్థం చేసే సేవలు అందరికీ గుర్తు ఉంటాయని అన్నారు. ఇతర ప్రాంతాలలో విస్తరించాలని కోరారు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల లో గల 250 మంది విద్యార్థులకు అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాం,భోజనం ప్లేట్స్, అట వస్తువులు, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తూప్రాన్ పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి మైనార్టీ నాయకులు జావిద్ భాష మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి బిక్షపతి తూప్రాన్ మనోరబాద్ మండలం కు చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి**



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 29 :** ముంథా తుఫాన్ నేపథ్యంలో భారీగా కురుస్తున్న వర్షానికి వరి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్న పో యారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన విలే కరులతో మాట్లాడుతూ.. ఆరుగాలం ఎంతో కష్టపడి లక్షల్లో పెట్టుబడులు పెట్టిన పంట కొనుగోలు కేంద్రాల్లో తీసుకొచ్చి విక్రయించే క్రమంలో బుధవారం భారీగా కురిసిన ముంథా తుఫాన్ వర్షానికి పత్తి, వడ్లు, మొక్కజొన్నలు పూర్తిగా తడిసి నేలపాలైందని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులు నష్టపోకుండా చూడాలి

**- అన్ని కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలి**

**- కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 (జనం సాక్షి):** మొంథా తుఫాను నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందు బాటులో ఉంచాలని అన్నారు.

తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

# ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రణాళిక

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



54

**పటాన్చెరు అక్టోబర్29(జనం సాక్షి)**

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

అమీన్పూర్ మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, పటాన్చెరు ఎమ్మార్వో రంగారావు, పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ విజయ లక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, ఏఈ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 32 గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు అందివ్వాలి

## మాజీ జడ్పీటీసీ మామిండ్ల డిమాండ్



**మెదక్, అక్టోబర్ 29 (జనం సాక్షి):**

గడిచిన వారం రోజులుగా హవెల్లీ ఘనపూర్, మండలంలోని 32 గ్రామల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయని మెదక్ ఉమ్మడి మండల జడ్పిటిసి మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు ఒక్క ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ఉద్యోగులు నిర్లక్ష్య వైఖరి వల్ల సమస్య వచ్చిందని ఆరోపించారు. మిషన్ భగీరథ నీటిని సప్లై చేసే మోటర్లు మోరాయించడంఈ దుస్థితికి నెలకొందని వాపోయారు. వారం రోజుల నుండి తాగునీటికి నీళ్లు లేక ప్రజలు అవస్థలు పడితే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరస్తున్నారని అన్నారు. వ మొరైంచిన మోటార్ నీ బిగించడానికి.. రిపేర్, చేయడానికి పట్టించుకునే పాలకులు, అధికారులు,లేక ప్రజలు తీవ్ర ఇబంధులు పడ్తున్నారు. దయ్యపట్టారు.కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యం మూలంగా వారం రోజులుగా తాగునీరు లేక గ్రామాలలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ అదనపు మోటార్లను, ఎమర్జెన్సీ లో ఉంచుకోవలసిన కాంట్రాక్టర్ అధికారులు, పర్యవేక్షణ, చేయడం లొ విఫలం. అయ్యారని ఆవేదన చెందరు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని మండల ప్రజల దాహం తీర్చాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఐ విల్ ఘనపూర్ మండల ప్రజలతో ధర్నాలు నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# మున్సిపాలిటీల అభివృద్ధికి నిర్మల జగ్గారెడ్డి కృషి

**- సంగారెడ్డి ,సదాశివపేట మున్సిపాలిటీలకు 18 కోట్ల 70 లక్షలు మంజూరు**

**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 29 (జనం సాక్షి)**

సంగారెడ్డి మున్సిపాలిటీ కి 18 కోట్ల 70 లక్షలు, సదాశివపేట మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మంజూరు చేయించిన నిర్మల జగ్గారెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లకు కలిపి 37 కోట్ల 40 లక్షల కోట్ల రూపాయల మంజూరు అయ్యాయని త్వరలో పనులను ప్రారంభం అవుతాయని అన్నారు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లలో పలు అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగ్గారెడ్డి 37 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని. ఈ అభివృద్ధి పనులకు సంబంధించి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల్మెంట్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం జి.ఓ విడుదల చేసింది సదాశివ పేట మున్సిపాలిటీ లో పనుల వివరాలు సి సి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణం. సదాశివపేట మున్సిపాలిటీ లోని ఊబ చెరువు సుందరీకరణ కోసం 1.5 కోట్లు గాంధీ చౌక్ సుందరీకరణ కోసం 50 లక్షలు అయ్యప్ప టెంపుల్ నుండి పిస్ఎంఎల్ వరకు సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్ కోసం 1.6 కోట్లు డబుల్ బెడ్ రూం పరిసరాల్లో



కనీస సౌకర్యాల కోసం 50 లక్షలు ,మున్సిపాలిటీ పరిధి లో హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు కోసం 30 లక్షలు, గురు నగర్ కాలనీ లో పార్క్ డెవల్మెంట్ కోసం 50 లక్షలు ,సంగారెడ్డి మున్సిపాలిటీ లో చేపట్టబోయే పనులు విలీన గ్రామాల్లో సిసి రోడ్ల కోసం 2 కోట్ల రూపాయ లు సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లో ఇంటర్నల్ సి సి రోడ్లు 8.26 కోట్లు సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లో వరద నీరు మళ్లింపు కోసం ప్రత్యేక డ్రైన్ ల నిర్మాణం కోసం 5.09 కోట్లు మున్సిపాలిటీ పరిధి లో వి పార్క్ ల అభివృద్ధి కోసం 1 కోటి 35 లక్షలు సంగారెడ్డి పట్టణం లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 2 కోట్లు పలు అభివృద్ధికి కోసం నిధులు మంజూరయ్యాయని అన్నారు.

# మైనింగ్ క్వారీ లీజుకు పర్యావరణం అనుమతి తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ , అక్టోబర్ 29 ( జనం సాక్షి ):**

జిల్లాలోని మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్, నూతన క్వారీల మంజూరు కొరకు రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యాయనం సంస్థ (సీయా) జారీ చేసే పర్యావరణం అనుమతి తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి కి అత్యంత ఆవశ్యకమైన జిల్లా సర్వే నివేదికను పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మెదక్ జిల్లా సర్వే నివేదికను రూపిందించడం జరిగింది అన్నారు. ఇట్టి డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదికను ప్రజా అభిప్రాయం కొరకు జిల్లా వెబ్ సైట్ లో పొందుపర్చడం జరిగింది. ఇట్టి డ్రాఫ్ట్ జిల్లా సర్వే నివేదిక పై అభిప్రాయాలను admg.medak @gmail.comకు లేదా జిల్లా మైనింగ్ కార్యాలయం 21 రోజుల లోపు పంపగలరని కలెక్టర్ తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం : ఎస్సై

**నంగునూరు అక్టోబర్ 29 (జనం సాక్షి)**




మొంథ తుఫాన్ ప్రభావంతో నంగునూరు మండలం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాజగోపాల్పేట ఎస్సై వివేక్ సూచించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే బయటికి రావాలి , రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాలు, వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని ఎవరు కూడా వాగుల వద్దకు, చేపల వేట కు వెళ్ళవద్దని అన్నారు.

# ఉధృతంగా వాగులు, వంకలు

**వెల్దండ అక్టోబర్ 29 (జనంసాక్షి) :**



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వెల్దండ మండల కేంద్రంలోని గోనెవోని చెరువు నిండి ప్రవహిస్తుంది. 2009 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిండిన ఈ చెరువు గత కొంతకాలంగా వర్షాలు కురుస్తున్న వర్షానికి నిండుకుండలా దర్శనం ఇచ్చింది.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజాపాలనలో వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో నిండి పొంగి ప్రవహిస్తుంది. సమీపంలో ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. బుధవారం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్, చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో రషీద్, కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు,మట్ట భరత్ రైతులు, చిమ్ముల నందు, షీలా రవి, నాప వెంకటయ్య, మహేష్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మల్లీయా , క్రాంతి ఉన్నారు.





## మృతుడి కుటుంబానికి కల్వకుంట్ల కవిత పరామర్శ

**మహబూబ్ నగర్ టౌన్ 29 (జనం సాక్షి ):** అమెరికా పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన ఎండీ నిజాముద్దీన్ కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన 29 ఏళ్ల నిజాముద్దీన్ సెప్టెంబర్ నెలలో కాలిఫోర్నియా లో పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు బుధవారం మహబూబ్ నగర్‌లో నిజాముద్దీన్ తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులను కవిత పరామర్శించి ఓదార్చారు.

## తిమ్మప్ప దేవాలయ టెంకాయల వేలం ఖరారు



**మల్దకల్ అక్టోబర్ 29 (జనంసాక్షి)**
ఆదిశేలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 2025 26 కు సంబంధించిన టెంకాయల వేలం,తలనీలాల వేలం దేవాలయ ఆవరణలో బుధవారం జరిగింది. టెంకాయల వేలం ఒక సంవత్సరానికి గాను మల్దకల్ కు చెందిన ఉప్పరి నరసింహులు తండ్రి అశోక్ రూ .22,59,000 లకు దక్కించుకున్నారు. గత ఏడాది రూ .22, 11,111 కాగా రూ. 47, 889 ఆదాయం లభించినట్లు తెలిపారు.అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా తలనీలాలు వేలంలో మహబూబ్నగర్కు చెందిన రామన్ గౌడ్ రూ.3,17,499కు దక్కించుకోగా గత ఏడాది రూ. 3,05, 000పోగా ఈసారి 12,499 ఆదాయం లభించింది అని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి,బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంఈవో రామన్ గౌడ్,చంద్రశేఖర రావు, దేవాలయ సిబ్బంది వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 29 జనంసాక్షి**
వనపర్తి పట్టణంలోని జంగిడిపురం సంతోష్ నగర్ లో కడుకుంట్ల జిల్లా పరిషత్ హై స్కూల్లో పిఈటిగా విధులు నిర్వహించే బొల్లారం కు చెందిన నిరంజన్ గౌడ్, నూతన గృహప్రవేశానికి బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి నూతన గృహాన్ని నిర్మించుకున్న నిరంజన్ గౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనిషి జీవితంలో తీరని కల నూతన గృహ నిర్మాణం అని అలాంటి గృహ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపేజ్ హుస్సేన్ కుటుంబాన్ని పరామర్శించిన అడిషనల్ ఎస్పీ

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 (జనం సాక్షి):**
పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా, 1999 సంవత్సరంలో అసాంఘిక శక్తులు పాపన్నపేట పోలీస్ స్టేషన్‌పై జరిపిన బాంబ్ బ్లాస్ట్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ఐదుగురు పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ బుధవారం జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మెదక్ టౌన్‌లోని జంబీకుంట ప్రాంతంలో నివాసం ఉంటున్న కానిస్టేబుల్ ఎం.డి. అబేద్ హుసేన్ (పీసీ 330) 2 వ



కుమారుడు ఖైధర్ హుసేన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ అబేద్ హుసేన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు శాశ్వతంగా పోలీసు శాఖ చరిత్రలో నిలిచిపోతాయని అదనపు ఎస్పీ మహేందర్ గారు పేర్కొన్నారు. మెదక్ డీఎస్పీ డి. ప్రసన్న కుమార్ , మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 29 జనంసాక్షి**



వనపర్తి జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ మార్క్ ఫెడ్ అధికారిని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట సాగు చేయడం జరిగిందని, ఇప్పటికే మొక్కజొన్న హార్వెస్టింగ్ ప్రారంభమైనందున రైతులకు ఇబ్బందులు కాకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర ప్రకటించిందని, మద్దతు ధరకు ఏమాత్రం తగ్గకుండా రైతులు తమ పంటను లాభసాటిగా అమ్ముకోవాలని సూచించారు. జిల్లాలో సహకార సంఘాల ద్వారా చిట్యాల, గోపాల్పేట,చిన్నంబావి లలో ఒక్కొక్కటి చొప్పున (3) మొక్కజొన్న కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొక్క జొన్న తేమ 14 శాతానికి మించకుండ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయగా దాదాపు 2,73,800 క్వింటాళ్లు దిగుబడి అయి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అత్యధికంగా చిన్నంబావి మండలంలో 7492 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయడం జరిగిందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి కాంటాక్ట్ నెంబర్ 9989804756 కు సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన

**మల్దకల్ అక్టోబర్ 29 (జనంసాక్షి)**
మండల పరిధిలోనివిఠలాపురం రైతు వేదిక భవనంలో కపాస్ కిసాన్ యాప్ పై వ్యవసాయ అధికారులు రైతులకు బుధవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి పత్తి మార్కెటింగ్ అమ్మకాలకు ముందస్తు బుకింగ్ చేసుకోవడానికి ఈ యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. దీని ద్వారా రైతులు తమ పంటను సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు వద్ద సులభంగా సమయానికి అనుకోవచ్చని ఆయన అన్నారు.అలాగే యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యం.భాస్కర్,రైతులు పాల్గొన్నారు.

## అత్త జ్ఞాపకార్థం అన్నదానం- ప్రజలకు ఆదర్శం

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 29 :** పట్టణానికి చెందిన కర్రోళ్ల అన్నమ్మ, తన త్త కీర్తి శేషులు కర్రోళ్ల భాగ్యమ్మ జ్ఞాపకార్థం మెట్టుగూడ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కర్రోళ్ల భవ్య, చరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ?ఈ సందర్భంగా అన్నమ్మ మాట్లాడుతూ.. అత్తగారి జ్ఞాపకార్థం అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నారు. అనంతరం నిర్వాహకులు కర్రోళ్ల భవ్య, చరణ్ మాట్లాడుతూ.. మా నానమ్మ (భాగ్యమ్మ) జ్ఞాపకార్థం ఈ సేవ చేయడం మాకు తృప్తినిచ్చిందన్నారు. మన ఆత్మీయులను, పెద్దలను స్మరించుకోవడానికి ఇంతకంటే గొప్ప మార్గం మరొకటి లేదు. వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, తమకు తోచినంతలో ఆకలితో ఉన్నవారికి సహాయం చేస్తూ, సమాజానికి సేవ చేయాలని" వారు ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ఆకలి తీర్చుకున్నారు.







## మెంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షానికి కుప్పకూలిన మిద్దె

**తాడూర్/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 (జనంసాక్షి):**
మెంతా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షానికి మట్టి మిద్దె ఉన్నట్టుండి ఒక్కసారిగా కుప్ప కూలింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం బలాన్ పల్లి తాండలో చోటు చేసుకుంది.మెగావత్ సోమ్లా వ్యవసాయం చేసుకుంటూ మట్టి మిద్దె ఇంట్లో ఉంటూ బలాన్ పల్లి తండాలో జీవనం సాగిస్తున్నారు. బుధవారం కురిసిన వర్షానికి నానిన మట్టి గోడలు ఒక్కసారిగా కూలిపోయాయి.అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే పక్క ఇంట్లోకి వెళ్లారు. ప్రభుత్వం ఆదుకొని నూతన ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని కోరుతున్నారు.

